నిరాడంబరమైన వివాహానికే మొగ్గు చూపుతారు. అన్ని విషయాలలోనూ ధనమే ప్రధానపాత్ర వహిస్తుంది. చివరికి ఆత్మీయతలను, రక్త సంబంధాన్ని కూడా డబ్బులిచ్చి కొనుక్కోవలసి దౌర్భాగ్యపు పరిస్థితులు గోచరిస్తున్నాయి. కనివినీ ఎరుగనటువంటి రోజులు దాపురించాయనే భావన కలుగుతుంది. మానవీయ కోణాలు, ఆత్మీయత, అనురాగం, ప్రేమ, అనుబంధసంబంధాలు ఇవన్నీ కర్ణుని మరణా నంతరం సూర్యుని వలె అస్తమిస్తాయి.

**రసాధిపతి - చంద్రుడు :** వివాదాలు, తగాదాలు, హత్యలు, కిడ్నాప్‌లు, భూమిసంబంధమైన తగాదాలు ప్రజలలో విశృంఖలంగా చెలరేగుతాయి. పొలాల కోసం, స్థలాల కోసం తల్లిదండ్రులను, తోబుట్టువుల్ని చంపేవాళ్ళు కూడా ఉంటారని మరోసారి తెలుస్తుంది. దేశాలమధ్య సరిహద్దు వివాదాలు, సముద్రపు జలాల కొలతలలో తగాదాలు దేశానికి దేశానికి మధ్య ఆధిపత్యపోరు విశేషమైన మారణాయుధాల నిల్వలు, గ్రామాలలో హింసా వాతావరణం బలహీనులపై దౌర్జన్యాలు, బలహీనుల ఆస్తిపాస్తులు లాక్కోవడం, స్త్రీలమీద అత్యాచారాలు, దొంగసర్టిఫికెట్లు, దొంగనోట్లు ఇవన్నీ ఒకదానిని మించి ఒకటి ప్రజలను, దేశాలను వణికిస్తాయి. నియంతృత్వ నేతలకు గడ్డుకాలం. ప్రపంచంలోని సంపన్నమైనటువంటి దేశాలు కూడా ఆర్థికంగా గడ్డుస్థితిని అప్పుచేయాల్సిన పరిస్థితిని కలిగి ఉంటాయి. ఏదిఏమైనా ఒక మహత్తరమైన సంగ్రామానికి ఈ సంవత్సరం బీజం పడుతుంది. (తైవాన్ – చైనా)

**నీరసాధిపతి - శని :** పిచ్చివాళ్ళ చేతిలో ఆయుధాలు గర్జిస్తాయి. హంతకులు ఎక్కువవుతారు. స్త్రీలపై అత్యాచారాలు చేసేవారికి కఠినశిక్షలు పడతాయి. వాళ్ళు చట్టానికి దొరుకుతారు. అనేకరకాల డ్రగ్స్ విద్యార్థినీవిద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. ఈ డ్రగ్స్ విచారణ గురించి చేసేటువంటి కార్యక్రమాలు టీ.వీ. సీరియల్స్ లాంటివి. దీనికి శుభమని పడదు, అశుభమని పడదు. విచారణ కొనసాగుతూనే ఉంటుంది, అది ఎప్పటికీ ఓ కొలిక్కిరాదు. ఏది ఏమైనా ఈ మాదకద్రవ్యాల వల్ల యువత నిర్వీర్యమవుతుంది. మేధావులుగా రాణించి, దేశానికి ఎంతో సేవచేయవలసిన యువమేధావులు డ్రగ్స్ కారణంగా విచక్షణ కోల్పోయి జైలుపాలవుతారు. ఈ విధంగా దేశంలో యువశక్తి నిర్వీర్యమవుతుంది. ఎక్కడ చూసినా మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, స్పైనల్‌కార్డ్ నొప్పులు, కీళ్ళరోగాలు, ఊబకాయం ఇవన్నీ సర్వసాధారణమైన రోగాలుగా ఎంతోమందిని పట్టిపీడిస్తాయి. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించిన మనదేశానికి భరతఖండానికి విషాదమైన రోజులు, నిరుత్సాహమైన రోజులు ఆవరిస్తున్నాయని చెప్పడానికి ఎంతో బాధపడుతున్నాను. గ్రహగతులు ఈ విధంగా నడుస్తున్నాయని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, సేవాతత్వాన్ని కలిగి ఉండటం, దురభ్యాసాలకు దూరంగా ఉండటం ఇవన్నీ మీరు చేయగలిగితే ముక్కోటి దేవతలను పూజించినట్లే, అభివృద్ధి చెందిన భారతదేశపు వెలుగుజిలుగులలో మీరే చంద్రునిలాగా ప్రకాశిస్తారు.

శంభోమహాదేవ

## నవగ్రహ సంచార భాష్యాలు - 2022 - 23

### జరుగబోవు సంఘటనలు – సామాజిక విషయాలు

- శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రం వర్ధిల్లుతుంది.
- జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దయ ప్రజలకు లభిస్తుంది.
- యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి అనుగ్రహం అందరికీ లభిస్తుంది.
- ఇరాన్ – భారత్ సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశాలు గోచరిస్తున్నాయి.
- జమ్మూకాశ్మీర్‌లలో తాలిబాన్ల వల్ల నికృష్టమైన పరిస్థితులు ఏర్పడతాయి.
- అమెరికాతో స్నేహం వల్ల – కొన్ని దేశాలతో విరోధం (భారత్)
- పాకిస్థాన్ తాను చేయలేని పనులను, హింసాత్మక కార్యక్రమాలను తాలిబాన్లతో చేయిస్తుంది.
- కరోనా వల్ల రాజకీయాలు ప్రభావితం అవుతాయి.
- అట్టు (దోసె) తినకుండానే వాతపెడుతుంది.
- శత్రువుకు శత్రువు మిత్రుడు – ఇదే సిద్ధాంతం ప్రపంచ వ్యాపితంగా వర్ధిల్లుతుంది.
- బిచ్చగాళ్ళకు రూపాయి ప్లేట్లో వేస్తారు, తిరిగి మన మొహం మీదకే విసిరేస్తారు (90%).
- ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోన్‌కు చేదు అనుభవాలు. దేశగ్రహస్థితి బాగాలేదు.
- ఎన్నో దేశాల కొంపముంచుతాడు జో–బైడెన్. (అమెరికా అధ్యక్షుడు)
- సినీ అభిమానుల మధ్య తగాదాలు మధ్యలో రాజకీయ నాయకులు.
- బైక్స్ డ్రైవింగ్‌లో వేగం – దీనికి పెట్రోలు కాదు కారణం, డ్రగ్స్.
- బైక్స్ – డ్రగ్స్‌లు ఒకే నాణానికి ఇరువైపులు వంటివి.
- డ్రాగన్ కంట్రీకి గడ్డు రోజులు.
- ఈ సం॥రం పారిపోయే ఖైదీలు ఎక్కువ.
- బ్రిటన్ వాళ్ళు మన సంస్కృతిని నాశనం చేశారు.
- అనవసరమైన నవ్వు నాలుగు విధాలుగా చేటు.
- శ్రీలంక నమ్మకద్రోహం.
- అధికారిక ఉగ్రవాదులు తాలిబాన్లు.
- ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు పెరుగుతాయి.
- రాత్రిపూట లైట్లు ఆర్పకుండా ఆ భగవంతుడే కాపాడాలి. స్వామీ సైరన్ మోతలు అసలే వద్దు.
- స్త్రీలకు రక్షణ కాగితాల మీదనే.
- విమానాలు మాయం, గ్రహాంతర వాసులే దీనికి కారణం.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- ఎన్.డి.ఏ కూటమిని ఎదుర్కొనడానికి ప్రస్తుతం ఉన్న పార్టీల బలం సరిపోదు.
- ఉల్లిపాయ కోయకుండానే కన్నీళ్ళు తెప్పిస్తుంది.
- ఇడ్లి తినకుండానే ఆవిర్లు, సెగలు పొగలు.
- కోస్తా తీరంలో పోర్టుల అభివృద్ధి.
- నైజీరియాలో మిలిటెంట్ల విధ్వంసం.
- బైడెన్ కంటే ట్రంప్ కంపే నయం – జనవాక్యం.
- చెట్టుపేరు చెప్పుకుని కాయలు అమ్ముకుంటారు.
- అపానవాయువులు, వెకిలిచేష్టలు, అపహాస్యం హాస్యమా ? వీళ్ళకు రాష్ట్రప్రభుత్వ అవార్డులు, కేంద్ర ప్రభుత్వ అవార్డులా ? సినీకళామతల్లి నీ పయనం ఎటమ్మా ?
- ఒకప్పుడు తలనొప్పికి కాఫీ, ఇప్పుడు కాఫీ తాగితే తలనొప్పి.
- టీ తాగకుండానే – చెంప చెళ్ళుమని కొడుతుంది.
- కూల్‌డ్రింక్‌లు – వేడెక్కుతాయి, సెగలు పొగలు.
- అమెరికా పాత్ర పోషించాలని చైనా ఉబలాటం.
- భారత్‌కు విదేశీ వ్యవహారాలు ముందు నుయ్యి – వెనుక గొయ్యి.
- ఆలయాల కూల్చివేత చిలికి చిలికి తుఫానుగా మారుతుంది.
- నైజీరియా దేశంలో బందిపోట్లు – గూండాల హల్‌చల్.
- నైజీరియా నుండి వివిధ దేశాలకు ఎగుమతి అవుతున్న డ్రగ్స్ నిరాటంకంగా కొనసాగుతాయి. దారిదోపిడీలు – రక్తసిక్తం.
- జోబైడెన్ నిర్ణయాల వల్ల అప్రతిష్ఠ, హింసాకాండ చెలరేగి విమర్శలు, అభ్యంతరాలు వస్తాయి అని గత సం॥రం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.
- జమ్మూకాశ్మీర్‌లో తిరిగి అప్రశాంతమైన వాతావరణం – రావణకాష్టం.
- ఆఫ్ఘనిస్తాన్ ప్రజలను నట్టేట ముంచిన అమెరికా.
- బంగారు కాసులు కురుస్తాయి (పట్టుపురుగుల పరిశ్రమ).
- సినిమా థియేటర్లకు ప్రతికూల కాలం దాపురించింది.
- ఇంట్లో టిఫిన్, భోజనం ఆరోగ్యానికి మంచిది – బయట చిరుతిళ్ళు దాదాపు విషతుల్యం.
- కల్తీపాలు, కల్తీనీళ్ళు 90% కొంపముంచుతాయి.
- కరోనా కుబేరులున్నారు – కరోనా కుచేలురున్నారు.
- హైదరాబాద్ – ముంబై – బెంగళూర్‌లలో ఉగ్రవాద కుట్ర భగ్నం.
- క్రీడాకారుల భద్రత గురించి చాలా జాగ్రత్తలు అవసరం, అపశృతులు సంభవించే అవకాశం ఉంది.
- చైనీస్ ఫుడ్ హాస్పిటల్స్‌కు దగ్గరి దారి.
- జంట నగరాలకు ఉగ్రవాద పీడ పొంచి ఉంది.
- టెలికమ్ రంగంలో చెప్పుకోదగిన మంచి మార్పులు వస్తాయి.
- 2023 ద్వితీయార్థంలో షేర్ మార్కెట్ బాగుంటుంది,
- బంగారం ధర పెరుగుతుంది, తగ్గుదల లేదు.
- గ్యాస్ బండలు మరింత గుదిబండలు అవుతాయి. గంటగంటకీ ధర పెరుగుతుంది.
- శాంతిభద్రతల సమస్యలు – ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి.
- 2022లో తుఫానులు – రైతులు జాగ్రత్త వహించాలి.
- పత్తి పండించే రైతులకు బంగారు రోజులు (మరీ ముఖ్యంగా తెలంగాణా).
- గుజరాత్‌కి అన్నిరకాల సంపదలు ధారాదత్తం. (సంప్రదతేనమమ)
- డ్రగ్స్ మాఫియా, విచ్చలవిడి స్వైర విహారం. మాఫియాలోకి వెళ్ళడమే తప్ప రావడం లేదు.
- మత సంబంధమైన వివాదాలు – పరువు–ప్రతిష్ఠలకు హాని, సెక్యులర్ సిద్ధాంతాలకు తూట్లు.
- బ్యాడ్మింటన్ చాంపియన్లకు గడ్డుకాలం.
- ఆటిజం రోగాలు ఎక్కువవుతాయి.
- నైజీరియా – గ్రీక్ దేశాలకు ప్రతికూల కాలం.
- దేవాదాయ శాఖ చేతివాటం దేవుడికి కూడా తెలియదు. (90%)
- జనంలో భక్తి ప్రపత్తులు బాగా ఎక్కువవుతాయి.
- ఆయుర్వేదం ముసుగులో దొంగ మందులు – దిక్కుమాలిన వైద్యాలు (98%).
- ఒకప్పుడు గింజలలో నుండి నూనె – ఇప్పుడు చచ్చిన జంతువుల మాంసం నుండే నూనె – ఇది ఆరోగ్యం అంతుచూస్తుంది (98%)
- పచ్చగడ్డిలో ఎర్రచిచ్చు – పొలంగట్టు తగాదాలు, కర్రలతో కొట్లాట, రక్తపాతం, పోలీసులకు రెండు చేతులా పని. (ఎ.పి)
- రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య విభేదాలు ఎక్కువవుతాయి.
- కాస్ట్ ఆఫ్ లివింగ్ తట్టుకోవడం ఇబ్బందికరంగా మారుతుంది. సామాన్య మానవుల జీవనం కష్టాల పాలవుతుంది.
- స్వామి నిత్యానందకు ప్రతికూల కాలం.
- అండమాన్ నికోబార్ దీవులలో భూకంపం.
- ముచ్చటగా మరోసారి మూడో ఫ్రంట్.
- కరోనా వల్ల కళాకారులు రోడ్డునపడ్డారు – ఆదుకునే ఆపన్నహస్తం లేదు. ఇవేనా మనం సాధించిన స్వాతంత్ర ఫలాలు.
- సముద్రంలో చిత్రవిచిత్రమైన మార్పులు.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- కలియుగధర్మం కఠినంగా ఉంది. ధర్మదేవత ఒంటికాలు మీద కూడా నిలువలేక కుప్పకూలింది.
- కోడి బొచ్చు – కోడిమాంసం ధర ఒక్కటే.
- పాలు, నీళ్ళతో సహా అంతా కల్తీ. సర్వం కల్తీమయం.
- తల్లి చనిపోయిందన్న వార్త కొడుకుకి తెలియదు – భార్య చనిపోయిన సంగతి భర్తకు తెలియదు – భర్త చనిపోయాడన్న సంగతి భార్యకు తెలియదు – తల్లిదండ్రి పోయారన్న విషయం బిడ్డకు తెలియదు. కొడుకు, కోడలు ఇద్దరూ పోయారన్న సంగతి తల్లిదండ్రులకు, అత్తమామలకు తెలియదు. కరోనా విధి విలాసం ఎంత బాధ, ఎంతటి ఆశ్చర్యం, ఎంతటి దిక్‌భ్రాంతి.
- కోర్టు ధిక్కరణ కేసులు అధికమవుతాయి.
- తాగే మద్యం కల్తీ – రోగాలకు వాడే మందులు కల్తీ – ఇవన్నీ పరిశీలించాల్సిన అధికారులు కూడా కల్తీయే.
- సంకటస్థితి లో సినిమా థియేటర్లు.
- రోబోలు – ప్రాణాలు కూడా తీస్తాయి. ఇదే అభివృద్ధి చెందిన టెక్నాలజీ.
- సినీపరిశ్రమ నిలబడాలంటే హీరోలు, హీరోయిన్స్, డైరెక్టర్‌లు పారితోషకం తగ్గించుకోవాలి.
- టూరిజం వల్ల అభివృద్ధి ఉండదు.
- అష్టకష్టాల్లో సినీకార్మికులు, జూనియర్ అర్టిస్టులు.
- దక్షిణ కొరియా, సౌత్ ఆఫ్రికాల గ్రహగతులు బాగాలేవు.
- శ్రీ కమలాహారిస్ జాతకంలో చక్రవర్తి యోగం ఉంది. చతుస్సాగర పర్యంతం రాణివాన్ భవేత్. (భవిష్యవాణి)
- అమ్మకానికి భారతదేశం, భలేమంచి చౌకబేరం.
- వాతావరణంలో వచ్చిన మార్పులు, వ్యవసాయానికి ఇబ్బందికరం.
- తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ స్టాలిన్‌కు మంచి ఖ్యాతి – ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం.
- వావివరుసలు లేని కార్యక్రమాలకే టూరిజం ఉపయోగపడుతుంది.
- ముఖ్యరాజకీయ నాయకుల సభలో బాంబుపేలుళ్ళు – ఉగ్రవాద కార్యకలాపాలు.
- కాఫీ–టీలు కూడా సామాన్యులకు అందుబాటులో ఉండవు. తలనొప్పికి మందు తలనొప్పే.
- మంత్రాలతో – ఆటలు వద్దు, మంత్రాలు రివర్స్ అయితే – కొంపకొల్లేరు అవుతుంది.
- అమెరికా అధ్యక్షులు జో బైడెన్ తీసుకునే ప్రతి నిర్ణయం విమర్శలకు, వివాదాలకు, నష్టానికి దారితీస్తుంది.
- పప్పుల ధరలు నిప్పులు అవుతాయి.
- నూనెల ధరలు ఆకాశం దాటి నక్షత్రాలలోకి వెళ్తాయి.
- ములక్కాయ, దొండకాయ చెట్టెక్కి కూర్చుంటాయి.
- రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ సహాయం అంతంతమాత్రమే.
- డబ్బులు లేకపోతే బంగారమే ప్రత్యామ్నాయం.
- స్వంత ప్రయోజనాల కోసం కులమతాలను తాకట్టు పెడతారు. (సెక్యులర్ రాజ్యాంగమా వర్ధిల్లు)
- మానవబాంబు కల్చర్ – దేశం దిగ్భ్రాంతి.
- కోర్టుతీర్పులు సంచలనం – రాజకీయ దురంధరులకు గ్రహణం.
- ఇజ్రాయిల్ – పాలస్తీనా వ్యవహారం చివరి దశకు చేరుకుంటుంది.
- అమెరికా వంకరబుద్ధి మరోసారి తెలుస్తుంది.
- పెట్టుబడిదారులు, కార్పోరేట్ కంపెనీలవే రాబోయే రోజులు.
- యూరోపియన్ దేశాలకు నిష్టదరిద్రమైన రోజులు.
- లండన్, డెన్మార్క్, బెల్జియం దేశాలకు బ్యాడ్ డేస్.
- కొన్నిరకాల యాప్‌లు వేటకొడవళ్ళ కంటే ప్రమాదకరమైనవి.
- సెల్‌ఫోన్ శక్తివంతమైనటువంటి ఆయుధం. దీనిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి.
- సెల్‌ఫోన్‌ను వీలైనంత తక్కువగా వాడటం మంచిది.
- రష్యా అధ్యక్షులు గౌ॥ పుతిన్‌కు గ్రహగతులు బాగున్నాయి.
- తీవ్రతరం కానున్న నిరుద్యోగ సమస్య.
- క్రైమ్ రేటు పెరుగుతుంది.
- టర్కీ దేశానికి ప్రతికూలమైన గ్రహస్థితి. కరువు కాటకాలతో సతమతం.
- శని భగవానుని ప్రభావం వల్ల – సాంకేతిక రంగం, టెక్నాలజీ, ఆధునిక ప్రపంచం అత్యంత అభివృద్ధి చెందుతుంది. ఇది సినిమాలకు, టీవీలకు గొడ్డలివేటు అవుతుంది. (భవిష్య భారతం)
- అవినీతికి ఆస్ట్రేలియా అతీతం కాదు.
- భారతదేశపు నిరుద్యోగ యువతకు అమెరికా నిర్ణయాలు ఊరట కలిగిస్తాయి. మనకు మంచి అవకాశాలు, ఉద్యోగాలు వస్తాయి.
- భారత్ వల్ల ప్రయోజనం పొందిన చిన్న చిన్న దేశాలు కూడా మనదేశం మీద విషం కక్కుతాయి.
- కన్నపు దొంగలు, జేబు దొంగలు లేరు – అంతా ఆన్‌లైన్ దొంగలుగా ప్రమోషన్.
- ఆన్‌లైన్ నేరస్థుల మేధోశక్తి సమాజానికి ఆందోళన కలిగిస్తాయి.
- నూటికి తొంభైశాతం సంతానసాఫల్య కేంద్రాలు బోగస్.
- ఆఫ్ఘన్‌లో ప్రభుత్వం – పాక్ చేతిలో రిమోట్.
- శ్రీలంక పర్యాటకం కుప్పకూలిపోతుంది.
- శ్రీలంకలో ఆకలి కేకలు.
- శ్రీలంకలో రాజకీయ అవినీతి అన్ని హద్దులను దాటిపోతుంది.
- ప్రభుత్వరంగ సంస్థల దానం – సంప్రతతేనమమ.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- భారతదేశం ప్రైవేటీకరణ కాకుండా భగవంతుడు మేలుచేస్తే చాలు.
- నిర్మలమ్మా తెలుగు రాష్ట్రాలపట్ల దయచూడు తల్లీ.
- పెట్రోల్ బంకుల్లో కల్తీ, దొంగమీటర్లు, తూనికలు, కొలతల్లో మోసం అడిగేనాధుడే లేడు (90%)
- భయంకరమైన చలి ప్రాణాలు తీస్తుంది-2021-22.
- కొండనాలుకకు మందు పెడితే ఉన్న నాలుక ఊడిందట - విశాఖ రైల్వేజోన్‌కి విజ్ఞప్తి చేస్తే, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పోయింది.
- ఢిల్లీలో తీవ్రవాద అపశృతి.
- ఎ.టి.యం.లో దొంగలు పడ్డారు, ఇది వార్తకాదు.
- సామర్థ్యం, నైపుణ్యం విశేషమైన కృషి, క్రమశిక్షణ వీటివల్ల ఉపయోగం లేదని, ప్రస్తుత సామాజిక - సమాజం తేల్చి చెబుతుంది.
- దేవుడు ఉన్నాడా ? అనే సందేహం కొంతమందికి ఏర్పడుతుంది.
- రాజ్యాంగేతర శక్తుల వల్ల దేశం అధోగతి పాలయ్యే అవకాశం ఉంది-అపఖ్యాతి వస్తుంది.
- విచిత్ర వర్షాలు, రంగురంగుల వర్షాలు ప్రకృతి ఆగ్రహాన్ని సూచిస్తున్నాయి.
- కాంగ్రెస్ గతంలో కంటే బలం పుంజుకుంటుంది.
- మనచుట్ట ప్రక్కదేశాల సింగిల్ పాయింట్ ప్రోగ్రామ్-భారతదేశానికి నష్టం కలిగించడమే.
- కంట్లో నీరు, ఇంట్లో నీరు, తాగడానికి నీళ్ళు లేవు.
- టిబెట్‌కు మంచి కాలం రానుంది (భవిష్యవాణి).
- 2023 భారతదేశానికి ప్రతికూల కాలం.
- చైనా దేశ గ్రహగతులు కూడా ప్రతికూలంగా ఉన్నాయని గడిచిన రెండు సంవత్సరాలుగా చెబుతున్న జోస్యంలో ఈ సంవత్సరం కూడా మార్పులేదు.
- ఫ్రెండ్లీ పోలిసింగ్ అపహాస్యం పాలవుతుంది.
- శక్తివంతమైన పాశుపతాస్త్రాలు సిబిఐ, ఐ.టి & ఈ.డి.
- చైనా - పాకిస్థాన్ దేశాలు మనదేశంలో సంపద దోచుకోలేవు (మన దగ్గర ఏముంది నాయనమ్మ గుండు)
- శనగల వాడకం తగ్గుతుంది.
- అష్టకష్టాలలో సామాన్యుడు నడిరోడ్డు మీద గోచితో ఉన్నాడు. దోచుకోవడానికి ఇంక ఏమీలేదు.
- జూట్ బ్యాగ్‌లకు, జనపనార పరిశ్రమకు త్వరలో స్వర్ణయుగం రానుంది.
- అమెరికా ఉపాధ్యక్షురాలు శ్రీ కమలా హారిస్ జాతకంలో గ్రహగతులు ఉచ్ఛస్థితిలో ఉన్నాయి.
- అమెరికా అధ్యక్ష పదవిని అలంకరించే అవకాశం ఉంది (భవిష్యవాణి).
- అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదుకుంటుంది.
- ఇందిరమ్మ - ఆత్మఘోష (ప్రైవేటీకరణ).
- ప్రపంచ దేశాలు విమర్శించినా ఇజ్రాయిల్ దేశ బుద్ధిమారదు.
- గ్రహాంతర వాసులతో సంబంధాలు కొంపదీస్తాయి (ఆస్ట్రేలియా)
- సౌత్ ఆఫ్రికాలో భూకంపం - జననష్టం, ధననష్టం.
- జలబీభత్సంలో అమెరికా, న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్, ఫ్లోరిడా.
- వరుణగ్రహం గమనికను అనుసరించి చెప్పదగినటువంటి సూచన, వర్షం కురుస్తున్నప్పుడు బయటకు వెళ్ళవద్దు, పిడుగుపాట్ల వల్ల అనర్థాలు సంభవించే అవకాశం ఉంది.
- మహారాష్ట్రకు మహాప్రమాదం.
- క్రీడారంగంలో ఇష్టమైన వాళ్ళకు కోట్లు - ఇష్టంకాని వాళ్ళకు కోటింగ్. (ఇదే సమన్యాయం).
- దేశానికి విపత్కర రోజులు రానున్నాయి (ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలి).
- చట్టం కొందరికి చుట్టం (ఇదే చిదంబర రహస్యం). అందరికీ సమన్యాయం జరగదు - సమన్యాయం లేదు.
- తమిళనాట విషాద దినాలు.
- చట్టం దాని పని అది చేసుకోలేదు.
- దేశంలో ఆకలికేకలు వచ్చే అవకాశం ఉంది.
- క్రికెటర్లు సూర్యకుమార్ యాదవ్, పోలార్డ్ విలియమ్స్ రాణిస్తారు.
- భాషరాని తెలుగు హీరోయిన్లకు కోట్లాది రూపాయలు ధారాదత్తం.
- అప్పిచ్చువాడు వైద్యుడు - ఇది ఒకప్పటి మాట, అప్పు అడిగితే చెప్పుతీయువాడు వైద్యుడని రుజువవుతుంది (90%)
- ఢిల్లీలో హై-అలర్ట్.
- ఐరోపా, అమెరికాతో సహా అనేక దేశాలలో ఐ.టి. రంగాన్ని చావుదెబ్బలు కొట్టిన కరోనా.
- డ్రై ఫ్రూట్స్ ధరలు ఎక్కువగా పెరుగుతాయి.
- ప్రింటింగ్ ప్రెస్‌లకు, వార్తా పత్రికలకు ప్రతికూల కాలం.
- టీవీలకు కూడా ప్రతికూల కాలం రానుంది. పుస్తక పఠనం తగ్గుతుంది.
- విదేశాలలో ఉన్న భారతీయులకు చికాకులు, సమస్యలు.
- భారత్ - చైనా మధ్య విభేదాలు శృతిమించాయి, ఈ సంవత్సరం శృతిమించి తారాస్థాయికి వెళ్ళే పరిస్థితి గోచరిస్తుంది.
- ఆయుర్వేద వైద్యానికి సువర్ణకాలం. ఏడు సం॥రాల క్రితం చెప్పిన జోస్యంలో మార్పులేదు.
- ఎలక్ట్రానిక్ రంగానికి డిమాండ్ పెరుగుతుంది.
- ఇండియా, ఇండోనేషియా, శ్రీలంక దేశాలకు సునామి ముప్పు.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- అల్‌ఖైదా మళ్ళీ ఊపిరి పోసుకుంటుంది.
- మనదేశంలో రైళ్ళు పట్టాలు తప్పాయి
- మతమార్పిడులు ఎక్కువవుతాయి. దేశవ్యాపితంగా
- రష్యాలో అంతర్యుద్ధం ఒక మరణం వల్ల ఆగిపోతుంది.
- చైనా అధ్యక్షులు శ్రీ జింపింగ్ గ్రహగతులు బాగాలేవు.
- సంస్కృత భాషకు తిరిగి మంచిరోజులు.
- చైనాలో భూకంపం.
- విద్యాసంస్థల విషయంలో, విద్యావిధానంలో పెనుమార్పులు.
- ప్రైవేట్ స్కూళ్ళకు ప్రతికూల కాలం.
- ముంబాయిలో హై-అలర్ట్.
- అమానవీయ పరిపాలనకు కేంద్రం - ఆఫ్ఘనిస్తాన్. మత్తుపదార్థాల తయారీ -అమ్మకం - డ్రగ్స్ - స్టెరాయిడ్స్ వాడకం ఇవన్నీ ప్రపంచానికి అలవాటు చేస్తుంది, అందుబాటులో ఉంచుతుంది, అమ్ముకుంటుంది.
- నూతన చట్టాలు, నిబంధనలు, సామాన్యుడిని కుళ్ళబొడుస్తాయి.
- గ్రామీణ సహకార బ్యాంకులు నిశ్శబ్ధంగా కొంపముంచుతాయి.
- క్రీడలలో రాజకీయాలు - ప్రతిభాసామర్థ్యాలకు నిలువెత్తు పాతర.
- కేరళ, మహారాష్ట్ర కరోనా నుండి తేరుకున్నా ఆర్థికపరిస్థితి మాత్రం కుదుటపడదు.
- గౌ॥ శ్రీ అమితాబ్ బచ్చన్ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు వహించాలి, ఇది చెప్పదగిన సూచన.
- సామాన్యుడి జీవనం బహుకష్టమవుతుంది.
- శ్రీమతి సోనియా గాంధి గ్రహగతులు బాగాలేవు, పరిహారాలు అవసరం.
- న విష్ణుం పృథ్వీపతయే వైష్ణవాంశ లేనివాడు రాజ్యాధికారం పొందలేడు.
- అమెరికాలో అద్భుతమైన వైద్యమని ఇన్నాళ్ళు చేసిన ప్రచారం అబద్ధమని తేలిపోయింది.
- జర్మనీ, జపాన్, ఇంగ్లాండ్‌లతో సహా అనేక దేశాలు వైద్యరంగంలో తుస్సుమన్నాయి - వాస్తవాలు వేరు, ప్రచారం వేరు. సాక్షిభూతమైన ఈ సత్యాన్ని కాలం కాదనగలదా ?
- అస్సాం రాష్ట్ర గ్రహగతులు ప్రతికూలమైన ఫలితాలు ఇచ్చే విధంగా ఉన్నాయి.
- గోవధ - స్త్రీలపై అత్యాచారాలు - వీటివల్లనే సర్వారిష్టాలు - ప్రకృతి బీభత్సాలు - రోగాలు.
- గ్రామాలలో - అనైక్యత - యుద్ధవాతావరణం - పంటలు దగ్ధం - గ్రూపు తగాదాలు, రక్తపాతం, ఇదే గ్రామీణ భారతం.
- చిన్న సినిమాలకు పెద్ద కష్టాలు.
- డకౌట్స్ ఉన్నదే భారత్ బ్యాట్స్‌మెన్స్ కోసం.
- విమానం ఎక్కకుండానే చుక్కలు కనిపిస్తాయి, కాళ్ళు చల్లబడతాయి. (విమాన చార్జీల మోత)
- దేవాలయాలలో ఆధ్యాత్మిక చింతనాపరులను వెళ్ళగొడతారు.
- దొంగ సారా, కల్తీ కల్లు, కల్తీ మద్యం వ్యసనరంగంలో అపశృతులు.
- స్వగృహ నిర్మాణం అనే కలకు ఇనుము, సిమెంటు, ఇటుకరాళ్ళు, కలప, మట్టి, పెయింటింగ్, ఇసుక, ధరలు అడ్డుపడి స్వంతింటి కల సమాధి.
- దేశంలో లక్షల మంది నకిలీ వైద్యులు - కోట్లాది మందికి దిక్కుమాలిన వైద్యం. కళ్ళుండి చూడలేని ప్రభుత్వాలు.
- జనాభా పెరుగుదల దిశగా జపాన్.
- విశాఖలో రైలుకు బొగ్గె - నీళ్ళె (రైల్వేజోన్ ఆశలు సమాధి). ఇక బొగ్గుపూసుకుని నీళ్ళుపోసుకోవాలి (ఇది గతంలో చెప్పిందే)
- భారత క్రికెట్ జట్టుమీద ఆశలు పెంచుకోకండి, గుండె ధైర్యంతో టీవీ ముందు కూర్చోండి.
- ఐ.టి. రంగంపై కరోనా పిడుగు.
- జమ్మూ - కాశ్మీర్ ప్రశాంతం - అని - పిచ్చివాళ్ళే అనుకుంటారు.
- తాలిబాన్లతో ఇండియా పోరాటం తప్పేలా లేదు.
- పాకిస్థాన్ ప్రధాని గౌ॥ ఇమ్రాన్‌ఖాన్ గారికి గడ్డుకాలం - గ్రహగతులు బాగాలేవు.
- నువ్వుల నూనె, శనగ నూనె, పామాయిల్ ధరలు ఆకాశంలో ఉంటాయి.
- చల్లని కబుర్లువేరు, కాళ్ళుచేతులు చల్లబడే కబుర్లు వేరు.
- అట్టడుగు వర్గాల వారికి విశేషమైన ప్రోత్సాహం లభిస్తుంది. అన్నిరంగాలలో రాణించడం జరుగుతుంది.
- దేశ ఆర్థికవ్యవస్థ దివాలా.
- పెట్రోలు, డీజిల్ ధరలు లీటర్ - 125 రూపాయల పైనే ఉంటాయి.
- కందిపప్పు, మినపగుళ్ళు, కూరగాయల ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండవు.
- చౌడు భూముల ధరలు కూడా నక్షత్రాలలోనే ఉంటాయి.
- ఆఫ్ఘనిస్తాన్ మాజీ ప్రధానమంత్రికి పరువుపోయినా, ప్రాణం దక్కింది.
- మూడవ ఫ్రంట్ ఎప్పుడు వచ్చినా రాజకీయాలలో సంచలనమే.
- ప్లాస్టిక్ కొంప ముంచుతుంది. ప్లాస్టిక్ వాడకంపై కఠినమైన చట్టాలు వస్తాయి.
- చట్టసభలకు న్యాయవ్యవస్థకు మధ్య విభేదాలు.
- ఐకమత్యం లేని సినీరంగం. ఈ సంవత్సరం కూడా సినీరంగానికి ఎదురుగాలి.
- సూపర్ హిట్ అను దిక్కుమాలిన సినిమా (యావరేజ్).
- బోడిగుండుకు, బట్టతలకు నికృష్టమైన షాంపూలే కారణం (98%).
- నల్లరంగు చాలామంది పరువు కాపాడుతుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- హెర్బల్ షాంపూల పేరుతో సింథటిక్ షాంపూలు – పట్టపగలు – నిలువుదోపిడి.
- టీవీ రంగానికి సెల్‌ఫోన్స్ వల్ల ఇబ్బందులు ఏర్పడుతాయి.
- దేవుడి గుడిపై ఆధారపడి జీవించే వాళ్ళను గుడిప్రాంతంలోకి రాకుండా వెళ్ళగొడతారు.
- అనుష్ఠానపరులకు, భక్తులకు గుళ్ళలో స్థానం లేదు.
- హిందూ దేవాలయాలు రాజకీయ నిరుద్యోగులకు ఆశ్రయాలు.
- హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. (సమయం ఆసన్నమైంది).
- పనికిమాలిన మద్యం మహాతీర్థం. మద్యం భక్తులు తాగక తప్పదు. కొన్నిచోట్ల నిర్బంధ మద్యం.
- రైతుకూలీలు ఓ పట్టాన దొరకరు – కూలీల రేట్లు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి ఇదొక ఎదురుగాలి.
- భవిష్యత్తులో సెల్‌ఫోన్స్‌దే ఆధిక్యత.
- కొంతమంది అధికారుల రాసలీలలు సంచలనం సృష్టిస్తాయి. లైంగిక వేధింపులు కూడా బయటకు వస్తాయి.
- రవాణా చార్జీలు సామాన్యుడి నడ్డి విరుస్తాయి.
- బియ్యం, కందిపప్పు ధరలు ఊహించనంత ఎక్కువగా పెరుగుతాయి.
- నూనెలు కొనుగోలు చేయడం సామాన్యుల వల్ల కాదు. ధరలు ఆ విధంగా ఉంటాయి.
- జోరుగా సాగుతున్న నీళ్ళవ్యాపారంలో కొన్ని అపశృతులు సంభవిస్తాయి.
- మద్యానికి సంబంధించిన వివాదాలు జనంలో తర్జనభర్జనలు ఎక్కువవుతాయి. నాణ్యమైన మద్యం దొరకడం కూడా ఒక అదృష్టంగా భావించాలి.
- ప్రధానమైనటువంటి అంశాలు, నిర్ణయాలు న్యాయస్థానాలే నిర్దేశిస్తాయి.
- కాషాయ వస్త్రాల పవిత్రత ప్రశ్నార్థకమవుతుంది.
- యుద్ధాలు – అంతరిక్షంలో, సముద్రంలో జరుగుతాయి.
- గోధుమల వాడకం దక్షిణభారతదేశంలో కూడా పెరుగుతుంది. అదేబాటలో జొన్నలు, రాగులు.
- మనిషిని – మనిషి – దోచుకుంటాడు.
- దొంగస్వామీజీల లీలలు, చేస్తున్న పనులు బందిపోటు దొంగలను మించిపోతాయి.
- స్త్రీకి రక్షణ కలుగుతుంది. ఈ పరంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు మంచి ఫలితాలను ఇస్తాయి.
- విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అవుతుంది.
- నైజీరియా, కెన్యా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్‌లకు ప్రతికూలమైనటువంటి గ్రహస్థితి. అన్ని వ్యతిరేక ఫలితాలే.
- అ, ఆ, ఇ, ఈలతో మళ్ళీ చదువు ప్రారంభించాలి. నూటికి తొంబై శాతం విద్యాసంస్థలు ఆర్థిక దోపిడీ కేంద్రాలు అవుతాయి. పిల్లల భవిష్యత్తు బాగుండేలా భగవంతుడే సంకల్పించాలి.
- క్రికెట్‌తో సహా అన్ని క్రీడలకు ప్రోత్సాహం.
- పెళ్ళైన ఆరు నెలలకే విడాకులు – ఇదే ముహూర్తబలం !
- రాజ్యాంగ వ్యవస్థల నిబద్ధత గురించి అనేక అనుమానాలు వస్తాయి.
- సాహిత్యం లేని పాటలు – కేకలు. సంగీత సామ్రాజ్యమా – తల్లీ మన్నించమ్మా.
- జలబీభత్సంలో చెన్నై, తమిళనాడు.
- వాయగొట్టనున్న వాట్సప్.
- వైద్యరంగంలో దోపిడి వ్యాపారం కొనసాగుతుంది. దీనికి మందులేదు–రాదు.(98%)
- ఆయుర్వేద వైద్యానికి అఖండ కీర్తిప్రతిష్ఠలు, జనాకర్షణ.
- కొంతమంది దొంగస్వామీజీల వల్ల కాషాయ వస్త్రాల గౌరవం తగ్గుతుంది.
- రుచి, ఆరోగ్యం, పౌష్టికాహారాలు లేని దిక్కుమాలిన తిండి పెనుసమస్యగా మారుతుంది.
- అనారోగ్య తిండికి యువత పిల్లలు, అలవాటు పడతారు.
- నూతనమైన దిక్కుమాలిన వ్యవసాయ ఆధునిక విధానాలు – దేశానికి పట్టిన మరొక దరిద్రం.
- సోరియాసిస్ – మరో పెద్ద సమస్యగా మారుతుంది.
- స్మశానాలకు వాస్తు బాగాలేదట, ఇది అవసరమా ?
- రోబోలు చెప్పిన పని చేస్తాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వికటించి, రోబోలు మనుషులను చచ్చేవరకు కొడతాయి.
- ఉత్తరభారతం మీద ప్రకృతి కన్నెర్ర
- జలబీభత్సాలు, వానలు, వరదలు తీవ్రరూపం దాల్చడానికి చంద్రగ్రహ ఆకర్షణలో వస్తున్న హెచ్చుతగ్గులే కారణం.
- కల్తీ మనుషులు కొంపదీస్తారు.
- దక్షిణ కొరియ, సౌత్ ఆఫ్రికా దేశాల గ్రహగతులు నిష్ఠదరిద్రంగా ఉన్నాయి.
- కల్తీ మద్యం ప్రాణం తీస్తుంది. (మద్య నిషేధం ఉన్న రాష్ట్రాలలో)
- ఫోన్ ట్యాపింగ్ ఆన్‌లైన్ దొంగలకు – చాలా – చిన్న పని.
- కరెంట్ చెట్లు – చెట్ల నుండి కరెంట్ వస్తుంది.
- సినిమాల కన్నా టీ.వి సీరియల్స్ సూపర్‌హిట్.
- మనదేశంలో ఉండి పాకిస్థాన్‌కు ఆర్థికసహకారం అందించే దేశద్రోహులు ఉన్నారు.
- డబ్బులు లేని పేదవాడివి నువ్వు బ్రతికి ఏం చేయాలిరా ? నీ ప్రాణం గడ్డిపోచతో సమానం. నీకు వైద్యం అక్కర్లేదు చావు. "కలియుగ న్యాయం".
- చిన్న పరిశ్రమలు, పెద్ద పరిశ్రమలు కార్మిక బలం లేక సతమతమవుతాయి.
- విడాకులకు – కరోనా కూడా ఒక కారణం.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- వరి పంటకు గడ్డుకాలం.
- పరమ దుర్మార్గం ఆయుర్వేదంపై కక్ష.
- రామక్రిష్ణ బీచ్ అల్లకల్లోలం. (విశాఖ)
- కరోనా - ఇది ఇంటర్నేషనల్ మెడికల్ స్కామ్.
- తమిళనాడు, కేరళ, ఆంధ్ర, తెలంగాణ ఉత్తరాంచల్, బీహార్‌లలో జలబీభత్సం.
- సినీహీరో విజయ్‌దేవరకొండ ప్రజలలో ప్రత్యేకస్థానాన్ని సంపాదించి, గొప్ప స్టార్‌గా రాణిస్తాడు.
- ఉప్పు ధర కూడా పెరుగుతుంది. చెప్పుకుంటే సిగ్గుచేటు.
- టమోటాలు కోటీశ్వరులు కొనుగోలు చేయగలరు.
- మెరీనా బీచ్ అల్లకల్లోలం (చెన్నై)
- మత మార్పిడీలకు రాజకీయ రంగు. సమాజానికి ఇది ఒక సవాల్.
- ఆఫ్ఘనిస్తాన్‌లో విలువైన ఖనిజాలు, భూగర్భసంపదలు బయల్పడి దేశం ముఖచిత్రాన్నే మార్చివేస్తుంది (భవిష్యవాణి).
- మిలటరీ స్థావరాలపై శత్రుదేశ దాడులు.
- భార్యాభర్తల మధ్య, నందీశ్వరుల మధ్య, గురుశిష్యుల మధ్య నడవరాదు. వీళ్ళ మధ్య నడిస్తే ఏడు జన్మల పుణ్యఫలం నశించిపోతుంది.
- నిరుద్యోగులకు తాగడానికి గంజినీళ్ళు కూడా లేవు. భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది ?
- భారత్‌లో భారీపెట్టుబడులు.
- చైనాతో యుద్ధం తప్పేలా లేదు. మనదేశ సరిహద్దుల్లో చైనా సైనికుల ఆగడాలు, యుద్ధం అనివార్యం కావచ్చు.
- డ్రాగన్‌ను ఒంటరి చేసే ప్రయత్నాలు.
- గ్రూప్ తగాదాలను అదుపు చేయగలిగితే పంజాబ్‌లో కాంగ్రెస్‌దే అధికారం.
- మాంసం, గుడ్లు, చేపల ధరలు ఊహించనంతగా పెరుగుతాయి.
- మాంసం రేట్ల కన్నా కూరగాయల రేట్లు ఎక్కువ.
- యూరప్ ఖండానికి యమకంటక కాలం దాపురించింది.
- రాబోయే కొద్దిరోజుల్లో హాట్‌స్టారే మెగాస్టార్.
- సమస్త అరిష్టాలకు, రోగాలకు దిక్కుమాలిన పాలే కారణం.
- పశువులకు కృత్రిమ గర్భదారణ - ఇది మానవజాతికి గొడ్డలివేటు. ఇందువల్ల పశువులు మానసిక, శారీరక బలాన్ని కోల్పోతాయి. ప్రశాంతంగా ఉండలేవు. ఇది ఎంతమాత్రం జనులకు మంచిది కాదు.
- నువ్వులు, పల్లీలు, కొబ్బరి మంచి చేసేవాటిని దూరంపెట్టి - దురదృష్టాన్ని కొనితెచ్చుకుంటున్నాము.
- నెల్లూరు జిల్లా మైపాడులో సముద్ర బీభత్సం.
- కల్తీపాలు, ఇంజక్షన్ పాలు - క్యాన్సర్‌కు దగ్గరిదారి.
- మంత్రాలు చదివే వాళ్ళకు గడ్డుకాలం, రోజు గడవడమే కష్టంగా ఉంటుంది.
- కరోనా కర్ఫ్యూ వల్ల మానసిక రోగాలు, విడాకులు ఎక్కువయ్యాయి.
- ప్రకృతి చికిత్స, ఉప్పు, కారం, అన్నం, మాంసం తినకపోవడం వల్ల స్త్రీలలో వంధ్యత్వం, పురుషులలో నపుంసకత్వం పెరిగింది. ఉప్పు, కారం, అన్నం, మాంసం సమస్తం తినకుండా చిలకడ దుంపలు తిని, దిక్కుమాలిన వైద్యాలతో బతకడం అవసరమా? బ్రహ్మరాసిన ఆయుర్దాయం కన్నా అదనంగా ఒక్కరోజు బతకగలమా?
- ప్రకృతి చికిత్స కాపురాలను కూల్చివేస్తుంది (95%)
- ఎన్నో కఠిన సమస్యలను అలవోకగా పరిష్కరించిన భారతదేశ మేధావులు వక్రమార్గం పట్టిన యువతను సరైన దారిలో నడిపించలేక కృంగిన రథచక్రాల చెంత నిస్సహాయుడైన కర్ణునివలె భరతమాత దీనవదన అయి కూలబడుతుంది.
- ఆత్మీయుల మధ్య, భార్యాభర్తల మధ్య, బంధువుల మధ్య చిచ్చుపెడుతున్న డాలర్స్.
- రెండు మతతత్వ పార్టీలు రహస్యంగా కలిసి పోటీ చేస్తాయి, ఇది రహస్య ఎజెండా. (ఓటర్లు-అమాయకులు)
- అంధకారంలో కొన్ని రాష్ట్రాలు (భారత్).
- గ్యాస్‌బండ మరింత బరువు, ధర రూ॥ 1200/- దాటవచ్చు.
- వాట్సప్ కూడా జేబుకు బరువు కానుంది. సెంటిమెంటల్ సర్‌చార్జ్.
- తెలుగురాష్ట్రాలు - రైతుల రాజ్యాలే.
- మావోయిస్టులు రెచ్చిపోతారు.
- ఇస్రో మువ్వన్నెల విజయాలు దేశఖ్యాతిని ఇనుమడింప జేస్తాయి.
- విమానాల అదృశ్యం గ్రహాంతర వాసులు చేస్తున్న విన్యాసం.
- భారత్ ఫ్రాన్స్ సంబంధాలు మెరుగుపడతాయి.
- ఎవరి టీవీలు వాళ్ళు పగలగొట్టుకోరనే ధైర్యంతోనే - కొన్ని నికృష్టమైన సీరియల్స్ కంటిన్యూ అవుతున్నాయి.
- పట్టపగలు దొంగల స్వైరవిహారం.
- తగాదాలకు "తైవాన్" కేంద్రబిందువు అవుతుంది.
- చైనా, తాలిబాన్లు, పాకిస్థాన్ మధ్య మూడుముక్కలాట.
- ఆసియా ఖండం ప్రశాంతంగా ఉండకూడదని అమెరికా సిద్ధాంతం.
- ఇన్‌ఫ్రాస్టక్చర్ భారత్‌కు లాభం. అదే బాటలో 5జి టెక్నాలజీ.
- కరోనా చాలా దేశాలలో ఉంది. మనదేశంలో 20% ఉంది. కరోనా వార్తలు, నిజాలు బయటకిరావు. ఇది ఇంటర్నేషనల్ మెడికల్ స్కామ్ అని గ్రహాలు చెబుతున్నాయి.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- ఆస్ట్రేలియాలో భూగర్భ సంపదలు దోచుకోబడతాయి. అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి.
- చెప్పిన మాట వినని పిల్లలు ఎక్కువవుతారు. చదువుకు స్వస్తి చెప్పి, స్నేహితులతో కలిసి దౌర్భాగ్య కార్యకలాపాలు చిత్తుచిత్తుగా మత్తుకు బానిసలైపోతారు.
- తాలిబాన్లకు ఆయుధాలిచ్చిన అమెరికా.
- అమానవీయత విస్తరిస్తుంది.
- తీవ్రవాద సంఘటనలు, తీవ్రవిషాదానికి దారితీస్తాయి. (తెలుగు రాష్ట్రాలు జాగ్రత్త వహించాలి)
- భారత్ – ఇజ్రాయిల్ సంబంధాలు మరింత బలపడతాయి.
- భలే మంచి చౌకబేరం, ఆలసించిన ఆశాభంగం (ప్రభుత్వరంగ సంస్థలు).
- బ్రిటన్ న్యూజీలాండ్ జాత్యాహంకారానికి నిలువెత్తు రుజువులు – సాక్ష్యాలు.
- ఎగుమతులు పెరిగే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.
- మధుమేహం తీవ్రతరం అవుతుంది. చిన్నపిల్లలకు, పసికందులకు ఈ పీడ తప్పేట్లుగా లేదు.
- అరుణాచల్‌ప్రదేశ్ కారణంగా మహావివాదాలు.
- ఎన్.డి.ఏ కూటమికి వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ఐక్యవేదిక ఏర్పడుతుంది. (భవిష్యవాణి)
- ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీ కేజ్రీవాల్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తారు.
- కొత్త యాప్‌లు కొంపదీస్తాయి.
- ఐరోపా ఖండానికి గ్రహణం పట్టింది.
- క్రికెట్ కోచ్ రవిగారు మీ ఆట టీమిండియాకు నేర్పించకండి.
- అల్లోపతి మందుల నిలువుదోపిడి మానవత్వానికి – మాయని మచ్చ.
- రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు చూస్తున్నారు.
- నకిలీ విత్తనాలు రైతులకు అగ్నిపరీక్ష, జాగ్రత్తలు అవసరం.
- అన్నిరకాల ఆన్‌లైన్ మోసాలకు, దుర్మార్గమైనటువంటి యాప్‌లకు కేంద్రబిందువు చైనా.
- వీరఖడ్గం ధరించాలి. (మెడలో)
- సోలార్ రాజ్యం విస్తరిస్తుంది.
- ఎన్నితప్పులు చేసినా, అప్పులు చేసినా బిజేపి అను గంగలో స్నానం చేస్తే పునీతులు – పుణ్యవతులు అవుతారు.
- ఇంజనీరింగ్ విద్యకు విదేశాలలో డిమాండ్
- సి.ఐ.ఏ – కొంపదీస్తుంది, అందరి చిట్టాలు సి.ఐ.ఏ కి ఎరుకే.
- గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ వాడుకున్నట్లే బిజేపి వాడుకుంటుంది.
- దేశంలో ప్రతిపక్షం లేదు. ఇదే బిజేపి కూటమి బలం.
- సోరియాసిస్ విజృంభిస్తుంది. ఊబకాయం పరిష్కరించలేని సమస్యగా మారుతుంది. వైద్యరంగానికే సవాల్.
- పామోలిన్ ఆయిల్ కొండెక్కి కూర్చుంటుంది.
- బీదవాళ్ళు బ్రతకడం ఎందుకు ? చనిపోండి ! (నడుస్తున్న చరిత్ర).
- పేదవాళ్ళకి రోగం వస్తే యమధర్మరాజే వైద్యం చేయాలి.
- బీహార్ లోక్‌సభ ఎన్నికల్లో ఆర్‌జేడి కూటమి ఆధిక్యం.
- ఐ.టి. రంగంలో గందరగోళం – యు.ఎస్.లో పతాకస్థాయి.
- పన్నులు ఎగ్గొట్టే కొంతమంది బాగోతం బయటపడుతుంది.
- అక్షరం ముక్క రాని విద్యాహీనులు మహామేధావులైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల అకౌంట్స్‌లో ఉన్న డబ్బులను ఊడ్చేస్తున్నారు. హిమాలయ పర్వతం చేపల చెరువులో మునిగిపోవటం అంటే ఇదేనేమో.
- అమెరికా, ఇంగ్లాండ్ చెప్పేదొకటి, చేసేదొకటి.
- నకిలీ విత్తనాల డాబు అసలు విత్తనాల కన్నా మెరుగ్గా కనబడుతాయి.
- మధ్యందిన మార్తాండుని వలె అధర్మం దేదీప్యంగా వెలుగొందుతుంది. అనుబంధాలు, ప్రేమలు, ఆప్యాయతలు, న్యాయం, ధర్మం, సత్యం ఇవన్నీ కర్ణుని మరణానంతరం పశ్చిమాద్రిన అస్తమించిన సూర్యునివలె అస్తమిస్తాయి.
- కొన్ని ముఖ్యమైన దేశాలు తాము యుద్ధం చేయకూడదని నిర్ణయించుకుంటాయి.
- నకిలీ విత్తనాలు స్మశానానికి దగ్గరిదారి – దీనిని అందరూ కలిసి అంతం చేయాలి, అన్నదాతకు అండగా ఉండాలి.
- చైనాలో పట్టపగలు చీకట్లు.
- కాంగ్రెస్ స్వయంకృతాపరాధాలు – ఎన్.డి.ఏ కూటమికి వరం – బలం.
- డ్రగ్స్ విశ్వవ్యాపితం – మనదేశానికి పెద్ద శాపం.
- కిరసనాయిల్ బుడ్డీ, లాంతర్, పెట్రోమ్యాక్స్ లైట్‌లు, బ్యాటరిలైట్లకు తిరిగి మంచిరోజులు – డిమాండ్.
- యాదాద్రి వైభోగం బహు రమణీయం.
- సహజ కాన్పులకు సిజేరియన్ ఫీజు అడ్డం.
- సినీ అభిమానుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుతాయి.
- ఉత్తరప్రదేశ్‌లో, కర్ణాటకలో విషాద దినాలు.
- కరోనా నెగిటివ్ వచ్చిన వాళ్ళకు కూడా పాజిటివ్ చికిత్స. (ముందు జాగ్రత్త).
- అవినీతి నిరోధక శాఖ దాడులలో బైటపడనున్న ఆశ్చర్యకరమైన విషయాలు – సంచలనం.
- పశ్చిమ ఆసియా ప్రాంతానికి గ్రహణం పట్టింది.
- డ్రాగన్ – యు.ఎస్ ఒకరిపై ఒకరు చేసుకునే విమర్శలు తారాస్థాయికి చేరుకుంటాయి.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ గారి జాతకంలో గ్రహగతులు అనుకూలంగా లేవు
- ప్రతికూల గ్రహస్థితిలో మాంచెస్టర్.
- ఆస్ట్రేలియా అవినీతికి అతీతం కాదు.
- మూడు పార్టీలు ఒకే గొడుగు కింద. (నూతన ప్రయోగం).
- డ్రాగన్ కాలు దువ్వుతుంది – భారత్ అష్టదిగ్బంధనం.
- బాడీబిల్డింగ్‌లో స్టెరాయిడ్స్ వాడకం పెరుగుతుంది – ప్రాణం తీస్తుంది.
- డ్రాగన్ కంట్రీ వ్యూహాలకు యు.ఎస్. వణుకుతుంది.
- బంగ్లాదేశ్‌లో కులమత ద్వేషాలు హింసాకాండ.
- క్రికెట్ మహిళా జట్టు ఆటతీరు బాగుంటుంది (భారత్).
- ఆకలితో ఉన్న ప్రజలు – కిమ్‌జోన్ ఉల్‌ను తింటారేమో ? (ఉత్తర కొరియా)
- దేశంలో ఆహారధాన్యాలకు డిమాండ్ ఏర్పడుతుంది.
- ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు ఇంటాబయటా విమర్శలు ఎదుర్కొంటారు.
- శల్యసారథ్యం చేసే రాజకీయ సలహాదారులు ఉంటారు.
- ఇళ్ళలో గంజాయి పెంపకం – పెరట్లో గంజాయి బాగా పెరుగుతుంది. ఎవరూ కనిపెట్టలేని వ్యూహంగా మారుతుంది.
- కంప్యూటర్‌లో గంజాయి.
- విద్యుత్ వివిధ రకాలుగా ఉపయోగపడుతుంది, ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగబోతుంది.
- కులమత తారతమ్యాలు లేకుండా నూతన ఆచార వ్యవస్థను సమాజం ఆమోదిస్తుంది. “సర్వం జగన్నాథం”
- విద్యుత్, రవాణా చార్జీలు మోత మోగుతాయి.
- జలవివాదాలు చిలికిచిలికి గాలివానగా తయారవుతాయి.
- విరాట్ కోహ్లీ తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి మరింతగా శ్రమించాలి గడ్డుకాలం – ఆటంకాలు వస్తాయి. గ్రహగతులు బాగాలేని కారణంగా ఈ సూచన చేయడం జరిగింది. గత సం॥రమే రాయడం జరిగింది.
- స్టెరాయిడ్స్‌తో వైద్యం కొంపదీస్తుంది.
- నకిలీ ఆయుర్వేద మందులు హల్‌చల్.
- క్రీడాకారుల భద్రత విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఉత్తరప్రదేశ్‌లో బి.జే.పి.దే అధికారం, ఆధిపత్యం (శ్రీ యోగి ఆదిత్యనాథ్ జాతకంలో రాజయోగం కొనసాగుతుంది)
- క్రికెట్‌లో ఇండియా ఫీల్డింగ్ కొంపదీస్తుంది.
- స్వీట్స్ – గొడ్డుకారం – తినలేము. (పెరిగిన ధరలు)
- కొబ్బరి బోండా యాభై రూపాయల పైనే పలుకుతుంది. (రోగుల పాలిట పచ్చి వెలక్కాయ).
- బంగారం వ్యాపారం కన్నా ఇనుము వ్యాపారం చాలా మేలు.
- నూటికి 95% హాస్పటల్స్ దుర్మార్గపు దోపిడికి కేంద్రాలు.
- ప్రపంచవ్యాప్తంగా నల్లబంగారం ధర విపరీతంగా పెరుగుతుంది. (బొగ్గు)
- యస్.బి.ఐ. బ్యాంక్ అభివృద్ధిపథంలో నడుస్తోంది. అదేబాటలో హెచ్.డి.ఎఫ్‌సి బ్యాంక్.
- ఆన్‌లైన్ ఆర్థికమోసాలు ఎక్కువవుతాయి, లక్కీడ్రాలు – లక్కీ స్కీమ్‌లు కొంపముంచుతాయి.
- ఆన్‌లైన్ నేరస్థులు గొప్ప మేధావులు, ఇష్టంలేకపోయినా ఇది ఒప్పుకోవలసిన విషయం.
- ఏపిలో పోర్టులకు కనకవర్షం. ఎగుమతులు ఎక్కువవుతాయి.
- బుల్లితెర హీరో – హీరోయిన్లు వెండితెర హీరో–హీరోయిన్లను డామినేట్ చేస్తారు.
- గ్రహగతుల ప్రభావం వల్ల మద్యపాన ప్రియుల మరణాలు ఎక్కువవుతాయి.
- దిక్కుమాలిన మద్యం సరాసరి మరణానికి దారితీస్తుంది.
- దక్షిణ తెలంగాణాలో విలువైన గనులు – కొత్త పరిశ్రమలు.
- లక్షలాది మందికి మెంటల్ డిప్రెషన్ – నవగ్రహ సంచార ఫలితం ఇది.
- శ్రీలంకకు గడ్డుకాలం – మరింత భ్రష్టత్వం సమీప భవిష్యత్తులో.
- మంచి మద్యం దొరకడం కూడా కష్టమే అవుతుంది. (శుక్రగ్రహ సంచారం).
- డ్రోన్ ఆందోళనలు అధికం.
- గ్రహాంతరవాసుల ఆచూకీ లభిస్తుంది.
- దేవాలయాలలో వింతలు, విడ్డూరాలు.
- పెళ్ళిళ్ళ కంటే విడాకులే అధికం.
- అమెరికా చేసిన పాపం, ప్రకృతి బీభత్సాల రూపంలో అమెరికాను పీడిస్తుంది.
- సౌత్ ఆఫ్రికాలో భారతీయ, ఇంగ్లాండ్ పౌరులకు చేదు అనుభవాలు, దారిదోపిడీలు
- అగ్నిపర్వతాలు కొంపముంచుతాయి.
- సముద్రం ఉగ్రరూపం.
- శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం అందరి హృదయాల్లో శాశ్వతం.
- నల్లధనం దాచిన ప్రముఖుల పేర్లు బయటపడతాయి.
- ఆరితేరిన ఆన్‌లైన్ దొంగలు పన్నెండు మరియు 23 సం॥రాల వయస్సు కలిగినవారు. వీళ్ళకి కొమ్ములు తిరిగిన నిష్ణాతులైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కన్నా ఎక్కువ పరిజ్ఞానం. వీళ్ళు నేరాలు చేసే తీరు గజదొంగలకు సిగ్గుపోతుంది.
- పట్టణాలలో పడవ ప్రయాణం ఈ సంవత్సరం కూడా తప్పదు.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- బౌన్సర్స్ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది.
- ఇరాన్‌కు ప్రతికూల కాలం.
- బీహార్‌లో మారనున్న రాజకీయ సమీకరణలు, సంచలనాలు.
- మనకు తెలియని మరో సంపన్న మధుర, మనోహర లోకం మరొకటి ఉంది.
- నూతన ఉగాది నుండి సినిమా టీవీ రంగాలు కొద్దిగా పుంజుకుంటాయి.
- ఫోన్‌లో మాట్లాడుకునే రహస్యాలు – బట్టబయలు, ప్రముఖ క్రీడాకారులు, ప్రముఖ వ్యక్తుల యొక్క అంతర్యాలు, అభిప్రాయాలు తెలుస్తాయి.
- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కొంత బలం పుంజుకుంటుంది.
- వాతావరణ శాఖ తన పరువు తనే తీసుకుంటుంది.
- 'చేపల వర్షం' – 'రంగునీళ్ళ వర్షం', కారణం లేకుండా బస్సులు దగ్ధం.
- అరేబియా సముద్రంలో వచ్చే మార్పులు తీవ్రసంక్షోభానికి దారితీస్తాయి.
- బంగాళాఖాతం ఉగ్రరూపం – కోస్తా తీరాలకు ప్రమాదం.
- శివసేన వివాదాలకు కేంద్రబిందువు – ప్రతిపక్ష పార్టీలతో వివాదాలు పరాకాష్టకు చేరుకుంటాయి.
- డ్రాగన్ కంట్రీకి లక్ష్మీకటాక్షం.
- కనివిని ఎరుగని విధంగా అన్నిరకాల ధరలు విపరీతంగా పెరగడం సామాన్య మానవుని జీవనం ప్రశ్నార్థకమవుతుంది ?
- ఆంధ్రప్రదేశ్ చీకటిరాజ్యం. ఇదేబాటలో మరికొన్ని రాష్ట్రాలు. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు.
- అండర్ వరల్డ్ డాన్‌లకు ప్రతికూల కాలం.
- స్వర్గం – నరకం ఎక్కడో లేవు, భూమ్మీదనే ఉన్నాయి. కొంతమందికి ఇల్లు నరకం, బయట స్వర్గం. పిల్లల వల్ల, భార్య వల్ల నరకం, అప్పులు ఆస్తులు అమ్ముకోవడాలు, ఉద్యోగం లేకపోవడం, పెళ్ళికాకపోవడం, పిల్లలు కలగకపోవడం, గర్భశోకం, అనారోగ్యం ఇవన్నీ నరకాలు. అన్యోన్య దాంపత్యం, శృంగార సుఖాల జీవితం, ఆరోగ్యం, అధికారం, అష్టైశ్వర్యాలు, పిల్లలు ఉన్నతస్థితిని సాధించడం, నలుగురికి దానధర్మాలు చేయడం ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు సంపూర్ణ సహాయం అందించడం ఇలాంటివన్నీ స్వర్గాలు. అర్థం చేసుకునే భార్య లభించడం స్వర్గం. వీటికి వ్యతిరేకంగా ఉన్నవి నరకం. "కౌముది"ని మెడలో ధరించడం మంచిది.
- చిన్నతనంలో చేసే ప్రాణహింస – తీవ్రతరమైన వ్యతిరేక ఫలితాలకు దారితీస్తుంది.
- సూర్యుడా ఉదయించకు, ఎండలు భరించలేము. సూర్యుడా అస్తమించకు కరెంటు బిల్లులు కట్టలేము.
- అప్పుల వాళ్ళు పాకిస్థాన్‌ను వేలం వేస్తారు.
- కనుచూపు మేరలో దేశ ఆర్థికపరిస్థితి బాగుపడే సూచనలు కనబడడం లేదు.
- జలబీభత్సాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాలు దెబ్బతింటాయి. తమిళనాడుకు మరింత తీవ్రత.
- గంజాయి సాగులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం.
- సినీపరిశ్రమకు, రాష్ట్రప్రభుత్వానికి ఏర్పడిన విభేదాలు శృతిమించి రాగానపడతాయి.
- విజిలెన్స్, ఈ.డి, సిబిఐ దాడులు సంచలనాత్మక నేరసంబంధమైన విషయాలు బయటపెడతాయి.
- బొగ్గుగనులలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.
- న్యాయం, సత్యం, మిధ్య ఇది ఒక కలియుగ లక్షణం.
- ఆఫ్రికా, ఇండియాలో కరువుకాటకాలు. (భవిష్యవాణి).
- సముద్ర వాతావరణంలో చెడ్డ మార్పులు దెబ్బతీస్తాయి. (అరేబియా, బంగాళాఖాతం)
- కార్మిక, కర్షకులు గడ్డుకాలాన్ని జాగ్రత్తగా అధిగమించాలి.
- బాలనేరస్థుల ఆగడాలు అంతాఇంతా కావు. మొత్తం దోచేస్తారు – సీనియర్ దొంగల పరువు పోతుంది.
- విద్యారంగానికి ఈ మాఫియా బ్లాక్ మార్క్.
- సేంద్రియ వ్యవసాయం వల్ల కుక్కమూతి పిందెలు – దివాళాకోరు ఫలితాలు.
- ఎడ్యుకేషన్ మాఫియా అనేకమంది జీవితాలను నాశనం చేస్తుంది.
- నాలుగవ డైమెన్షన్, ఐదవ డైమెన్షన్ మానవుడు సాధిస్తాడు – ఆధునిక టెక్నాలజీ వల్ల కానీ, ఆధ్యాత్మిక శక్తి ద్వారా కానీ ఇది సాధ్యపడే రోజు వస్తుంది. (భవిష్యవాణి).
- ఆకు కూరల ధరలు ఆకాశంలో – దుంపకూరల ధరలు నక్షత్రాలలో. (విధి వైపరీత్యం)
- కల్తీపాలతో, నీళ్ళతో కాలం వెళ్ళదీయాల్సిన దురదృష్టకరమైన రోజులు సంప్రాప్తించాయి. కాదేదీ – కల్తీకి అనర్హం.
- కూరగాయల ధరలు ఎలా ఉన్నాయంటే రెండు గోంగూర కట్టలు, రెండు కరివేపాకు రెబ్బలు అమ్మి మీరు బంగారం కొనుగోలు చేయవచ్చు. టమోటాలు అర కేజీ అమ్మి వజ్రంకొనవచ్చు. దుంపకూరలు రెండు కేజీలు అమ్మి రత్నాలు కొనవచ్చు.
- ఢిల్లీకి ప్రత్యామ్నాయ రాజధాని మరొకటి ఏర్పడుతుంది. (భవిష్యవాణి)
- వరి – ఉరి – ఒకే నాణానికి ఇరువైపుల వంటివి.
- పూజలలో హరిచందనం ఉపయోగించండి. నాగ యజ్ఞోపవీతం మహాగణపతి స్వామికి సమర్పించండి. మంచి ఫలితాలు ఉంటాయి.
- సిద్ధు దకౌట్.
- పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ సీట్లు.
- ఉత్తరాఖాండ్, గోవా, మణిపూర్ ఎన్నికలో ఎన్.డి.ఏ. కూటమి ఆధిక్యం.
- తాగుబోతుల వీరంగం – జనులకు ప్రాణసంకటం – అమాయకులు, ఉజ్వల భవిష్యత్తు కలిగిన జీవుల బలిదానం.
- జో–బైడెన్ వారసురాలు కమలా హారిస్.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- పి.వి. సింధు జాతకంలో గ్రహగతులు బాగాలేవు – పరిహారశాంతులు – అవసరం.
- రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ అశోక గెల్హాట్ గ్రహగతులు బాగాలేవు – అన్నిరకాల జాగ్రత్తలు అవసరం.
- బొగ్గు గనులలో పనిచేసే కార్మికులు జాగ్రత్తలు వహించాలి.
- క్రిప్టో పెట్టుబడులు అన్ని హద్దులు దాటిపోతాయి. ఇదొక నవారట (జూదం)
- క్రికెటర్లు రోహిత్‌శర్మ, బూమ్రా, మయాంక్ అగార్వల్, సూర్యకుమార్ యాదవ్ రాణిస్తారు.
- విదేశాలలో ఇంజనీరింగ్ విద్యకే ప్రథమ ప్రాధాన్యం.
- కె.ఎల్.రాహుల్ జాతకంలో గ్రహగతులు ప్రతికూలంగా ఉన్నాయి.
- శ్రీ విరాట్‌కోహ్లీ జాతకం బాగాలేదని గత సం॥రం చెప్పిన జోస్యంలో మార్పులేదు.
- భోజనాలు వద్దు – టిఫిన్స్ ముద్దు (ఒంటిపూట భోజనాలు ఎక్కువవుతాయి.)
- ధర్మానికి కానికాలం దాపురించింది. ప్రకృతి బీభత్సాలు, సామూహిక మరణాలు ఇందువల్ల సంప్రాప్తిస్తాయి.
- బిట్‌కాయిన్ భవిష్యత్తులో కొంపదీస్తుంది.
- మాంసాహారం డిమాండ్ తగ్గుతుంది. (కొంతకాలం)
- వయసు మీద పడుతుంది. పెళ్ళి సంబధం కుదర్లేదు. కుదిరే సూచనలు కూడా లేవు – పెళ్లి ఆలోచన మానేసి – షష్ఠి పూర్తికి సిద్ధమవుతారు (నడుస్తున్న చరిత్ర)
- యాంత్రికశక్తితో అధునాత సాంకేతిక పరిజ్ఞానంలో యుద్ధాలు వైరస్ వెన్నుపోట్లు.
- సైనికులు – సైనికులు కొట్టుకోవడం తక్కువ కాల్పులు – తక్కువ.
- కొన్ని పరిణామాలు సంభవించాక నిజమైన ఆత్మీయులు, నిజమైన స్నేహాలు, నిజమైన పరస్పర ప్రేమాభిమానాలు కలిగిన సామాజిక కూటములు ఏర్పడుతాయి. (భవిష్యవాణి)
- మ్యాచ్ ఫిక్సింగ్‌లు బయటపడతాయి.
- లంకకు చేటు కాలం రానుంది.
- నాలుగవ డైమెన్షన్‌లో ఆకాశంలో ఉన్న ఏడుదారులు కనబడుతాయి.
- ఐదవ డైమెన్షన్ దివ్యదృష్టి. సృష్టిలో ఏ ప్రదేశాన్నైనా చూడవచ్చు – మనోభావాలను తెలుసుకోవచ్చు.
- పాకిస్థాన్ దేశ జాతకంలో గ్రహగతులు బాగాలేవు. ప్రజలు నానా ఇబ్బందులు పడతారు.
- కొండలలో – పర్వతాలలో గంధర్వగానం వినిపిస్తుంది.
- రంగస్థల కళాకారులకు కానికాలం దాపురించింది. సాంప్రదాయ కళావైభవాలను ఆదరించే ఆపన్నహస్తం లేదు.
- క్యాలిఫోర్నియా, మసాచ్యూసెట్స్, ఇల్లినాయిస్, ఫ్లోరిడా, పెన్సిల్‌వేనియా,న్యూయార్క్, మిచిగావ్, వొహాయో, ఇండియానాలకు ప్రతికూల కాలం. (యు.ఎస్.)
- కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో జలబీభత్సం, ఆర్థికనష్టం.
- వీరభోగ వసంతరాయలు జన్మించడం తిరుగులేని సత్యం – శాంతి, న్యాయం, ధర్మం, సాంప్రదాయాలు బ్రతుకుతాయి.
- జలములకు చంద్రుడే కారకుడు. చంద్రగ్రహ ఆకర్షణలో వచ్చేమార్పులు మరియు నీళ్ళలో రాహుగ్రహ దుష్ప్రభావం నీటిగండాలకు ప్రధానమైన కారణాలు. మారినటువంటి గ్రహస్థితిని అనుసరించి నీళ్ళతో చెలగాటం ఆడవద్దు. కొంపదీస్తాయి.
- గురుగ్రహ సంచారాన్ని అనుసరించి బంగారం ధర పెరుగుదలే కానీ తరుగుదల లేదు.
- కొండంత కృషి కన్నా ఆవగింజంత అదృష్టం మేలు.
- ముప్పది ఏళ్ళకే సైట్ – స్పాంటిలైటిస్.
- ఆరోగ్యం భాస్కరాధిత్యం అని గ్రహించండి.
- సినీ అభిమానుల మధ్య కొట్లాటలు – మధ్యలో రాజకీయ నాయకులు.
- ఆయుర్వేదం మందులు అధిక ధర కలిగి ఉంటాయి. ప్రజలు ఆయుర్వేదం వైపు మొగ్గు చూపిస్తారు.
- నల్ల డ్రస్ క్రేజ్ విస్తారంగా పెరుగుతుంది.
- మమతా బెనర్జీ జాతకంలో మహారాజయోగం నడుస్తోంది. (2024)
- జాతకాలను పరిశీలించేటప్పుడు ఎస్.ఐ, ఆర్.ఐ., యు.ఎస్ నక్షత్రాన్ని తప్పక పరిశీలించాలి. ఇది జ్యోతిష్య శాస్త్రానికి ఎంతో ఉపయోగపడుతుంది. తెలుగులో నక్షత్రం పేరు మృగవ్యాధ రుద్రుడు. ఏకాదశ రుద్రులలో ఈ రుద్రుడు కూడా ఒకడు. (శివసంకల్పమస్తు).
- పామాయిల్ సాగుబడి గిట్టుబాటు అవుతుంది.
- సెల్‌ఫోన్ యువత పెడదోవ పట్టడానికి, నాశనానికి కారణం అవుతుంది.
- తల్లిదండ్రులను కొట్టే పిల్లలు ఎక్కువగుతారు. (కలి మాయ)
- పుస్తక పఠనం తగ్గుతుంది – పుస్తకాల వ్యాపారానికి ఎదురుగాలి.
- గోచీ దొంగలు గోచీ లేకుండా దోచుకుంటారు (చెడ్డీ గ్యాంగ్).
- గోచీతో ఉన్నవాడికి దొంగ భయం అవసరమా ?
- 2024వ సం॥రంలో రాజకీయాలలో స్త్రీల ఆధిపత్యం పెరుగుతుంది.
- పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జాతకంలో అత్యున్నతమైన రాజకీయ పదవిని అధిరోహించే గొప్ప గ్రహస్థితి ఉంది.
- డ్రంకెన్ – డైనోసర్స్ విజృంభిస్తారు.
- కేజ్రీవాల్ కూడా కేంద్ర రాజకీయాలలో కేంద్రబిందువు అవుతారు.
- జూదం విస్తరిస్తుంది – అనేకరకాలుగా విషాదం మిగులుతుంది.
- క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, జడేజా, మాక్స్‌వెల్, పంత్, బట్లర్ రాణిస్తారు.
- నైజీరియా దేశంలో గనులలో ప్రమాదాలు – జననష్టం.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- ఆఫ్ఘనిస్తాన్ – రావణాకాష్టం.
- ప్రశ్నాపత్రాల లీకేజీ – సంచలనం.
- ఆంధ్రప్రదేశ్‌లో విలువైన గనులు బైటపడతాయి. ఆరు సం॥రాల క్రితం చెప్పిన ఈ విషయంలో మార్పులేదు. నెల్లూరు, కడప, అనంతపురం, కర్నూలు విశేషం.
- ఎక్కడపడితే అక్కడ మట్టి తవ్వుతున్నారు. ఇది సమాజాన్ని పూడ్చడమే. (భూ ప్రకంపనలు వస్తాయి)
- అందరికీ సూర్యుడు ముఖ్యం (సోలార్).
- డ్రాగన్ కంట్రీ తాను తీసుకున్న గొయ్యిలో తానే పడుతుంది.
- అటవీ సంపద వృద్ధి చెందుతుంది. స్మగ్లర్లకు గడ్డుకాలం.
- డిమాండ్‌లో డిమాండ్ – కూరగాయలు, ఆకుకూరలు.
- ప్రజలలో ఆధ్యాత్మిక భావాలు, ఆరోగ్య జాగ్రత్తలు అధికమవుతాయి.
- ఉద్యోగం వద్దు – విశ్రాంతే ముద్దు. (ఐ.టి. రంగం)
- యువతను చెడగొడుతున్న ప్రభుత్వాలు, పిల్లలను చెడగొడుతున్న యువత.
- చేనేత పరిశ్రమకు యమకంఠక కాలం.
- దంత రోగాలకు – పళ్ళు 30 ఏళ్ళకే పుచ్చిపోవడానికి – కారణం దిక్కుమాలిన టూత్ పేస్టులే కారణం. ఇదొక వేస్ట్ పేస్ట్.
- శ్రీ నరేంద్ర మోది కారణజన్ముడు. శివకేశవుల అనుగ్రహంతో జన్మించాడు.
- శనేశ్చర స్వామి గ్రహగతి బాగుంది – సాంకేతిక, ఆటోమొబైల్ రంగంలో విప్లవాత్మకమైన మంచి ఫలితాలు – నిరుద్యోగులకు రాజయోగం.
- కల్తీ మనుషులు కొంపదీస్తారు.
- మీటర్ గోచీ గుడ్డ ఐదువందల, ఇక ఏం తినాలి ? ఏం కట్టుకోవాలి ?
- స్మశానాలకు రక్షణ లేదు, పిశాచాలకు భద్రత లేదు (రియల్ ఎస్టేట్ మాయాజాలం)
- రాజకీయాలలో స్త్రీల ఆధిపత్యం పెరుగుతుంది.
- ఇంగ్లాండ్ టీమ్‌కు అవమానాలు.
- మత్స్యకన్యలు ప్రత్యక్షం.
- మెక్సికోలో మతిలేని కాల్పులు.
- పాలు – నీళ్ళు ధరలు ఒకటే.
- ఇండియా సెమిస్‌లో కట్‌థాగ్ థాయ్‌లాండ్ క్రీడాకారిణి చేతిలో పి.వి. సింధూ ఓడిపోయింది.
- కోడిపందాలు లైవ్‌లో – అభివృద్ధిపథంలో దూసుకుపోతున్న దేశం.
- రాబోయే రోజులలో పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గుతాయి.
- 2023 నుండి టీవీ ఛానల్స్‌కు గడ్డుకాలం.
- అమెరికా అధ్యక్షుడు జో–బైడెన్ ప్రజల అభిమానాన్ని కోల్పోతాడు. కంపు ట్రంపే బెటర్ అనిపిస్తాడు.

**ఏ వ్యక్తి జాతకమందు ఆయుఃప్రమాణం పరిశీలించలేదు**

## కుక్క ఏడుపు !

కుక్క ఏడుపు చాలామంది వినేఉంటారు. బజారులో కుక్క ఏడుస్తుంటే దానిని అక్కడి నుండి తరిమేస్తారు. ఇక ఇంటిముందు కుక్క ఏడిస్తే సరేసరి. ఇంటిల్లిపాది పరుగెత్తుకుంటూ వచ్చి ఆ కుక్కను వెళ్ళగొడతారు. దీనికి కారణం ఏమిటి ? కుక్క ఏడుపుకి అంత ప్రాధాన్యత ఎందుకు ? అంత భయం ఎందుకు ? కుక్క ఫోర్త్ డైమెన్షన్‌ని చూస్తుంది. ఫోర్త్ డైమెన్షన్‌లో కుక్కకి యమభటులు కనబడుతారు. ఆ యమభటుల ఆకారం చూసి భయపడి కుక్కలు ఏడుస్తాయి. శ్రీరాజీవ్‌గాంధి పెరంబుదూర్‌లో బాంబు పేలి చనిపోవడానికి రెండురోజుల ముందు రాజీవ్‌గాంధి గారి ఇంటి ముందు పెద్దపెట్టున ఏడ్చాయి. ఎవరూ దానిని పెద్ద సీరియస్‌గా తీసుకోలేదు. కుక్క ఏ ఇంటి ముందు ఏడుస్తుందో ఆ ఇంట్లో ఎవరో ఒకరికి ఆపద పొంచి వుందని నిశ్చయప్రమాణం. కుక్క ఇంటిమీద ఎక్కినా అది చాలా పెద్ద దోషంగా భావిస్తారు. ఇల్లు ఎక్కిన కుక్కకి చెవులు కోస్తారు. ఇలాంటి అపశకునాలు ఎదురైనప్పుడు మృత్యుంజయ హోమం, అఘోరపాశుపత హోమం ఈ రెండింట్లో ఏదో ఒకటి చేయాలి. కాలభైరవాష్టకాన్ని, మృత్యుంజయ స్తోత్రాన్ని పఠించాలి. శివాలయంలో శివలింగానికి అన్నంతో అభిషేకం చేయాలి. ఇందువల్ల గండాలను దాటగలుగుతారు. ఆయుర్దాయం తీరిపోయిన వాళ్ళకి ఇలాంటి క్రతువుల వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మధ్యంతర గండాలు గడవడానికి మాత్రమే పైన చెప్పిన విషయాలు వర్తిస్తాయి.

॥ శివసంకల్పమస్తు ॥

## సర్వరక్షాచూర్ణము

నవగ్రహముల మూలికలు, సమిధలను చూర్ణం చేసి తయారుచేసినది సర్వరక్షా చూర్ణము. అన్ని గ్రహముల బాధలు తొలగిపోయి మంచి జరుగుతుంది. మూలికలు, సమిధలు ఒక్కొక్క గ్రహానికి సంబంధించి అనుకూల నక్షత్రాలేవైతే ఉన్నవో ఆయా రోజులలో వీటిని సేకరించి ఆదివారం నాడు చూర్ణం చేయడం జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మూలికలు, సమిధలు సేకరించడం జరుగుతుంది. ఇది సులభమైన తంత్రము (ఉపాయము). అందరూ నవగ్రహముల యాగాలు, యజ్ఞాలు ఇతరత్రా ఖరీదైన మార్గదర్శకాలు అవలంబించలేరు. శాస్త్ర సమ్మతమైన ఈ చూర్ణముతో ప్రతి రోజూ స్నానం చేస్తే సరిపోతుంది (తలస్నానం కాదు). స్నానం చేయడానికి ముందు బొక్కెనలో కొద్దిగా సర్వరక్షా చూర్ణం కలిపి స్నానం చేయండి. నవగ్రహ దోషాలు పోయి మంచి జరుగుతుంది. ఎంతోమంది ఇబ్బందులను, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సూచించిన సులభ తంత్రము. ఈ సర్వరక్షా చూర్ణము చిన్న పిల్లలు, వృద్ధులు, స్త్రీలు, యువకులు, అందరూ ఉపయోగించ దగినది.

## హరిచందనం

సుగంధద్రవ్యాలతో, దేవతా వృక్షాల వేర్లతో, తొమ్మిది రకాల ఔషధ మొక్కల మూలికలతో విష్ణుమారెదు, గంధం చెక్క పొడితో, దేవదారు గంధంతో విధివిధానంగా చేయబడినదే హరిచందనం. ఈ హరిచందనాన్ని అన్నిరకాల పూజలలో ఉపయోగించుకోవచ్చు. ఈ హరిచందనంతో మీకు ఇష్టమైన దేవత, దేవుడికి అభిషేకం చేయవచ్చు. దీక్షా కార్యక్రమాలలో ఉపయోగించవచ్చు. స్త్రీలు, పురుషులు నిత్యం ధరించదగినది. అన్నిరకాల దుష్టశక్తుల నుండి ఈ హరిచందనం కాపాడుతుంది.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro




Someshwara Rao Kodukula
Founder & CEO

# Celebrate Every Hindu Festival with EpoojaStore Services

## GET ALL POOJA ITEMS AT YOUR DOORSTEP

ISO 9001:2015 QUALITY
100% SERVICE QUALITY CERTIFIED AGENCY. SATISFACTION GUARANTEED
CERTIFIED

- Pooja Store
- Spiritual Services
- Spiritual Events

SCAN HERE TO DOWNLOAD OUR AP

Contact for Purohit Service
+91 77318 81113

**We Pack and Deliver with Covid-19 Precautions**

INDIA : +91 - 80968 38383, 83674 38383
+91 - 98491 56015, (USA) +1 (559) 554 3515

Visit our website for more details
www.epoojastore.in (IND) | www.epoojastore.com (USA)

Follow us on
facebook.com/epoojastore
youtube.com/epoojastore